# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 04 జూలై, 2022.**

జూలై 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. పర్యావరణ పరిరక్షణ రీత్యా ఇది అవసరమే. అయితే ఈ ఉత్పత్తిని ఆపివేయడం వల్ల అనేక చిన్న చిన్న పరిశ్రమలు దెబ్బతింటాయి. వేలమంది కార్మికులు రోడ్డున పడతారు. వారికి ప్రత్యామ్నాయం చూపెట్టాలి. పర్యావరణం పేరుతో వీధి విక్రయదారులను వేధించడం, ఫైన్‌లు వేయడం సరికాదు. వ్యాపారులు, చిన్న ఉత్పత్తిదార్ల ప్రతినిధులతో చర్చించి వీటిని అమలు జరిపే విధి విధానాలు రూపొందించాలి. అంత వరకు ఈ నిర్ణయాన్ని వాయిదా వేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

రోడ్డు ప్రక్కన, వీధుల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నవారిపై వేధింపులు లేకుండా చూడాలి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పేపర్ కవర్లను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి